## భారీ జాతీయ జెండా ఏర్పాటుకు భూమి పూజ



కొబ్బరి కాయ కొడుతన్న ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్ రూరల్, జూన్ 19 : జిల్లాకేంద్రం లోని ఆర్అండ్‌బీ విశ్రాంతి భవనం వద్ద 150 అడుగుల భారీ జాతీయ జెండా ఏర్పాటుకు ఎమ్మెల్యే జోగు రామన్న సోమవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఎన్‌టీటీ డాటా ఆధ్వర్యంలో 150 అడుగుల భారీ జాతీయ జెండాను ఏర్పాటు చేయనున్నారు. రూ.27 లక్షలతో పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పనులకు సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. సోషల్ రెస్పాన్స్ నిధులతో ఎన్‌టీటీ డేటా కంపెనీ సౌజన్యంతో భారీ జాతీయ జెండాను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, నాయకులు మెట్టు ప్రహ్లాద్, సాజిదొద్దీన్, జంగిలి ప్రశాంత్ పాల్గొన్నారు.

## 30న అధ్యాపకులకు డెమో

సోన్, జూన్ 19 : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల భర్తీకి తాత్కాలిక పద్ధతిని నియామకాలు చేపడుతున్నట్లు పేర్కొనానరు. అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 30న బాసరలో డెమో నిర్వహించనున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆర్సీవో మేరి యేసు పాదం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఉదయం 10 గంటల్లోగా హాజరుకావాలని సూచించారు. జూనియర్ లెక్చరర్లలో ఏడు, పీఈటీలు మూడు, టీజీటీ ఐదు, పీజీటీ రెండు, కేర్ టేకర్ రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అభ్యర్థులు సంబంధిత ధ్రువీకరణపత్రాలతో ఈనెల 21 నుంచి 26 వరకు సంబంధిత గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. డెమో ఆధారంగా పారదర్శకంగా ఎంపిక ఉంటుందని వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



రూయ్యాడి సవారీ బంగ్లాలో ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్, నాయకులు

# అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి

- బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్
- రుయ్యాడిలో అభివృద్ధి పనుల ప్రారంభం

తలమడుగు, జూన్ 19 : రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నదని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ అన్నారు. మండలంలోని రూయ్యాడిలో రూ.33 లక్షల వ్యయంతో మన ఊరు– మన బడి అభివృద్ధి పనులతోపాటు ఎంపీ, జిల్లా పరిషత్ నిధులు రూ.45 లక్షల వ్యవయంతో నిర్మించిన అంబేద్కర్ భవనం, పద్మశాలీ సంఘం భవనం, రెడ్డి సంక్షేమ సంఘం భవనంతోపాటు రైతు వేదికలను ఆదిలాబాద్ ఎంపీతో కలిసి ఎమ్మెల్యే బాపురావ్ సోమవారం ప్రారంభించారు. అనంతరం రూయ్యాడిలోని సవారీ బంగ్లాలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రూయ్యాడిలోని అంబేద్కర్ భవనం, పద్మశాలి సంఘం భవనం, రెడ్డి సంఘం భవనాల ప్రహరీ నిర్మాణాలకు తన నిధుల నుంచి రూ.15 లక్షలు మంజూరు చేస్తానని చెప్పారు. రూయ్యాడిలో రూ.55 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టామన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎక్కువ గ్రామాలు ఉండడంతో నిధులు ఇవ్వలేకపోతున్నానని ఎంపీ సోయం బాపురావ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. ఎంపీ, ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోతారెడ్డి, జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి, ఎంపీపీ కల్యాణం లక్ష్మి, ఎంపీటీసీ సుస్మిత, రైతుబంధు సమితి అధ్యక్షుడు గోక జీవన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెల్మ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ తోట వెంకటేశ్, పద్మశాలీ సంఘం అధ్యక్షురాలు ఆశమ్మ, బీఆర్ఎస్ నాయకులు గంగాధర్, మొట్టె కిరణ్, అబ్దుల్లా, ఆశన్న యాదవ్, ప్రకాశ్, రెడ్డి సంఘం అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు లస్మన్న, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు భీమన్న, గాజుల సాంబశివ్, ఎంపీడీవో రమాకాంత్ పాల్గొన్నారు.

CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం 16k to 18k ఏజెంట్ కమీషన్ 3k, Ph: 9640258899, 9640468899.
NT-307988-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.






అడ్మిషన్ పత్రాలు అందజేస్తున్న అధికారులు

# కార్పొరేట్ కళాశాలల్లో అడ్మిషన్లు

**విద్యార్థులకు ప్రవేశపత్రాలు అందజేత**

ఎదులాపురం,జూన్ 19: ఎస్సీ అభివృద్ధి శాఖ ద్వారా 2023–24కు గాను కార్పొరేట్ కళాశాలల్లో పలువురు విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించినట్లు డీఎస్సీడీవో భగత్ సునీతాకుమారి, డీబీసీడీవో రాజలింగు తెలిపారు. ఈ మేరకు సోమవారం వారికి ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ కార్యాలయంలో ప్రవేశ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖల జిల్లా అధికారులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సంక్షేమశాఖ ద్వారా పేద విద్యార్థులకు కార్పొరేట్ కళాశాల్లో రెండేళ్లపాటు ఇంటర్ విద్యతో పాటు ఎంసెట్ కోచింగ్, భోజనం, వసతి సదుపాయం కల్పించనున్నట్లు వివరించారు. ఎంపికైన విద్యార్థులు త్వరలో కళాశాలల్లో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ పూర్ణచందర్, కార్యాలయ సిబ్బంది అనిల్, రుబియా, హజ్రా ఉన్నారు.

# వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

- ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు.. లారీ ఢీకొని మరొకరు

పెంబి, జూన్ 19: ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతిచెందిన ఘటన రావిగూడెంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రజినీకాంత్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి . శెట్‌పల్లి గ్రామానికి చెందిన టేకం జీవన్ (35) తన సొంత ట్రాక్టర్‌తో రావిగూడెంలో వ్యవసాయ భూమిలో దుక్కిదున్నుతున్నాడు. ఒక్కసారిగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడింది. ట్రాక్టర్ జీవన్ మీద పడడంతో అక్కడిక్కడే చనిపోయాడు. అతనికి భార్య, కొడుకు ఉన్నారు. భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



జీవన్(ఫైల్)

**లారీ ఢీకొని యువకుడు..**

ముథోల్, జూన్, 19 : మండలంలోని తరోడ గ్రామం వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అనిల్ జాదవ్ (35) మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కుభీర్ మండలం దోడర్న తండా నాలుగో నంబర్ గ్రామానికి చెందిన అనిల్‌జాదవ్ నిజామాబాద్ నుంచి భైంసాకు వెళ్తున్నాడు. తరోడా గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ సాయికృష్ణ పరిశీలించారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

గుడిహత్నూర్, జూన్19: కొల్హారికి చెందిన తగరే సంగీత (29) విద్యుత్ షాక్‌తో చనిపోయింది. కుటుంబ సభ్యులు,పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తగరే సంగీత వ్యవసాయ పనులకు వెళ్లి ఇంటికి వచ్చింది. ఇట్లో కూలర్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగలడంతో అక్కడిక్కడే చనిపోయింది. ఆమెకు భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ ప్రవీణ్ కుమార్, విద్యుత్‌శాఖ ఏఈ తాళ్లపెల్లి గౌతం సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ తరపున తక్షణ సాయం కింద అంత్యక్రియలకు రూ. 10వేలు బాధిత కుటుంబానికి అందజేశారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



సంగీత(ఫైల్)

## ఎంపీ సోయం రాజీనామా చేయాలి

- జడ్పీటీసీ ఓస రాజేశ్వర్

లక్ష్మణచాంద, జూన్ 19 : ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపు రావ్ ప్రజల సొమ్మును దుర్వియోగం చేయడం, నిధులను తన కుమారుడి పెళ్లికి వాడుకున్నానని, ఇల్లు కట్టుకున్నానని వ్యాఖ్యలు చేయడం సరికాదని, వెంటనే ఎంపీ తన పదవికి రాజీనామా చేయాలని జడ్పీటీసీ రాజేశ్వర్ డిమాండ్ చేశారు. సోమవారం తన నివాసంలో ఆయన మాట్లాడారు.ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో పేదలకు కనీసం ఒక్క ఇల్లు కట్టించలేదని, ప్రజల సొమ్మును ప్రజల ప్రయోజనాలకు ఖర్చు చేయకుండా స్వార్థానికి వాడుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు.

# బీజేపీ ఎంపీ సోయం పై చర్యలు తీసుకోవాలి

ఆదిలాబాద్ రూరల్, జూన్ 19 : ప్రజా సంక్షేమం కోసం కేంద్రం కేటాయించే నిధులను, తన సొంత ఇంటి నిర్మాణానికి, కొడుకు పెండ్లికి వాడుకున్నానని చెప్పిన ఎంపీ సోయం బాపురావ్ పై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశ్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పక్క పార్టీల ప్రజాప్రతినిధులపై ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్న కేంద్రం సొంత పార్టీ ఎంపీపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలన్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ఖర్చు చేయాలే తప్ప సొంతానికి వాడుకోవడానికి కాదన్నారు. ప్రజల డబ్బును ఈ విధంగా దుర్వినియోగం చేయడం క్షమించరాని నేరమన్నారు. ఎంపీ వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకోని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ముక్రా(కే)లో డిజిటల్ తరగతులు

ఇచ్చోడ, జూన్ 19 : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి సహకారంతో టీ–ఫైబ్రి గ్రిడ్ వారి సౌజన్యంతో ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా(కే)లో డిజిటల్ తరగతులు నిర్వహించబోతున్నట్లు ముక్రా(కే) సర్పంచ్ గాడ్గె మీనాక్షి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో టీ–ఫైబ్రి కార్యాలయంలో సర్పంచ్ గాడ్గె మీనాక్షి ఎండీ సుజాయి కరంపూరితో సమావేశమయ్యారు. ముక్రా(కే)ను దేశంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఐటీ రంగంలో కూడా ఆదర్శంగా నిలవాలని మంత్రి కేటీఆర్ సహకారంతో ముక్రా(కే) పాఠశాలలో డిజిటల్ క్లాస్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. ముక్రా(కే) గ్రామానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న మంత్రి కేటీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్ కాస్తే, సురేందర్, ఎంపీటీసీ గాడ్గె సుభాష్ పాల్గొన్నారు.



టీ-ఫైబ్రి ఎండీతో ముక్రా(కే) సర్పంచ్ గాడ్గె మీనాక్షి